ARK MEDIA
SUBSCRIBE

TS 24 0026809

నేటి ప్రభాతదర్శిని

మా వార్త రేపటి వెలుగుకు నిదర్శనం
ఎడిటర్ : కనుకుల అనంతరెడ్డి
జాతీయ తెలుగు దినపత్రిక
www.netiprabhatadarshini.in 94932 72754

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 210 | శుక్రవారం, ఆగస్టు 21, 2026 | పేజీలు : 04 | వెల రూ. 1.00/-

విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ.. ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా..? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా..? అయితే రండి... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

నేటి ప్రభాతదర్శిని దినపత్రికలో...

నియోజకవర్గ ఇంచార్జ్‌లు
మండల రిపోర్టర్‌లు కావలెను..

సంప్ర : 94932 72754



# మార్గదర్శికి సుప్రీంలో ఊరట

**ఉండవల్లి అరుణ్‌కుమార్ పిటిషన్ కొట్టివేసిన సుప్రీంకోర్టు**
**ప్రజా ప్రయోజనం లేదని.. వ్యక్తిగత వివాదంలా ఉందని వ్యాఖ్య**
**డిపాజిటర్లకు రూ.2,500 కోట్లు చెల్లించామని మార్గదర్శి వెల్లడి**
**తెలంగాణ హైకోర్టు తీర్పును సమర్థించిన సర్వోన్నత న్యాయస్థానం**
**మార్గదర్శిపై దశాబ్దాలుగా కొనసాగుతున్న క్రిమినల్ కేసులకు ముగింపు**

**హైదరాబాద్, ఆగస్టు 20 (నేటి ప్రభాత దర్శిని):**

ఈనాడు గ్రూప్‌కు చెందిన మార్గదర్శి ఫైనాన్షియర్స్ కేసులో ఆ సంస్థకు సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. ఈ కేసుకు సంబంధించి మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్ దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం గురువారం కొట్టివేసింది. ఈ కేసులో ప్రజా ప్రయోజనం ఏమీ కనిపించడం లేదని, ఇది వ్యక్తిగత వివాదంలా ఉందని ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ మేరకు జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ ప్రసన్న బి. వరాలేలతో కూడిన ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. గురువారం పిటిషన్‌పై తుది విచారణ సందర్భంగా మార్గదర్శి తరఫున సీనియర్ న్యాయవాదులు సిద్ధార్థ్ లూథ్రా, నాగముత్తు వాదనలు వినిపించారు. డిపాజిటర్లకు ఇప్పటివరకు రూ. 2,500 కోట్లు చెల్లించామని, క్లెయిమ్ చేయని రూ. 5.23 కోట్లను ఎస్క్రో అకౌంట్‌లో ఉంచామని వారు కోర్టుకు తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారమే పబ్లిక్ నోటీసు జారీ చేసి, సెటిల్‌మెంట్ ప్రక్రియను పూర్తి చేశామని వివరించారు. ఈ సమయంలో ధర్మాసనం పిటిషనర్ ఉండవల్లి అరుణ్‌కుమార్‌ను ఉద్దేశించి పలు కీలక ప్రశ్నలు సంధించింది. ఈ పిటిషన్ వేసి పోరాడటానికి మీరెవరు? అని ప్రశ్నించింది. కేసు వివరాలు పరిశీలిస్తే ఇది పూర్తిగా వ్యక్తిగత వివాదంలా కనిపిస్తోందని, ఇందులో ఎలాంటి ప్రజా ప్రయోజనం కనిపించడం లేదని జస్టిస్ సుందరేశ్ వ్యాఖ్యానించారు. ఇరుపక్షాల వాదనలు విన్న తర్వాత ధర్మాసనం ఉండవల్లి పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లు ప్రకటించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ హయాంలో 2008లో మార్గదర్శి ఫైనాన్షియర్స్ సంస్థ ఆర్‌బీఐ నిబంధనలు ఉల్లంఘించి డిపాజిట్లు సేకరించిందనే ఆరోపణలతో క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. ఈ కేసులపై విచారణ జరిపిన తెలంగాణ హైకోర్టు 2025 ఆగస్టులో క్రిమినల్ ప్రొసీడింగ్స్‌ను కొట్టివేసింది. డిపాజిటర్లకు డబ్బులు తిరిగి చెల్లించడం, సంస్థ ఛైర్మన్ రామోజీరావు మరణం వంటి పరిణామాల నేపథ్యంలో కేసును కొనసాగించాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. తెలంగాణ హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ ఉండవల్లి అరుణ్‌కుమార్ సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేశారు. తాజాగా సుప్రీంకోర్టు ఈ పిటిషన్‌ను కొట్టివేయడంతో తెలంగాణ హైకోర్టు తీర్పునకు ఆమోదం లభించినట్లయింది. దీంతో మార్గదర్శి ఫైనాన్షియర్స్‌పై దశాబ్దాలుగా నడుస్తున్న క్రిమినల్ కేసులకు పూర్తిగా ముగింపు పలికినట్లయింది.

# భగ్గుమన్న బంగారం ధర

**ఒక్కరోజే రూ.4,300 నుంచి రూ.4,600 వరకు పెరుగుదల**

**న్యూఢిల్లీ, ఆగస్టు 20 (నేటి ప్రభాత దర్శిని) :**

దేశీయ మార్కెట్లో పసిడి ధరలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. కేవలం ఒక్క రోజులోనే భారీగా పెరిగిన బంగారం ధరలు మూడు నెలల గరిష్ఠ స్థాయికి చేరుకున్నాయి. గురువారం 10 గ్రాముల బంగారంపై సుమారు రూ. 4,300 నుంచి రూ. 4,600 వరకు పెరుగుదల నమోదైంది. దీంతో దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల బంగారం ధర రూ. 1,62,000 మార్కును తాకగా, అంతకుముందు రోజు ఇది రూ. 1,58,000 వద్ద ఉంది. బంగారం బాటలోనే వెండి ధరలు కూడా భారీగా పెరిగాయి. కిలో వెండి ధర ఏకంగా రూ. 10,000 మేర పెరిగి రూ. 2,45,000కు చేరుకుంది. గత ఏడు వారాల కాలంలో వెండి ధర ఈ స్థాయికి చేరడం ఇదే మొదటిసారి. అంతర్జాతీయ మార్కెట్లలో నెలకొన్న పరిణామాలే బంగారం, వెండి ధరల పెరుగుదలకు ప్రధాన కారణమని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, అమెరికా డాలర్ బలహీనపడటం, యూఎస్ బాండ్ ఈల్డ్స్ తగ్గడం వంటి అంశాలు పసిడి ధరలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని వారు పేర్కొంటున్నారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షితమైన పెట్టుబడిగా భావించే బంగారం, వెండి వైపు మొగ్గు చూపుతుండటంతో డిమాండ్ పెరిగి ధరలు ఆకాశాన్నంటుతున్నాయి.

# రాజీవ్ గాంధీకి రేవంత్ నివాళి

**మాజీ ప్రధానమంత్రి జయంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన సీఎం**
**శాంతి, సౌభ్రాతృత్వం, మత సామరస్యానికి సద్భావనా దినోత్సవం స్ఫూర్తిదాయకమని వెల్లడి**
**సమైక్యతే మన శక్తి.. సద్భావనే మన ప్రగతి అని సందేశం**
**రాజీవ్ గాంధీ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపు**
**బలమైన భారతదేశ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విజ్ఞప్తి**



**హైదరాబాద్, ఆగస్టు 20 (నేటి ప్రభాతదర్శిని):**

మాజీ ప్రధానమంత్రి, భారతరత్న, ఆధునిక భారత నిర్మాత స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆయనకు ఘన నివాళు లర్పించారు. దేశంలో శాంతి, సౌభ్రాతృత్వం, మత సామరస్యం, ఐక్యతను పెంపొందించాలనే సందేశంతో జరుపుకునే సద్భావనా దినోత్సవం ప్రజలందరికీ గొప్ప స్ఫూర్తిగా నిలుస్తుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. 'సమైక్యతే మన శక్తి – సద్భావనే మన ప్రగతి' అనే స్ఫూర్తితో రాజీవ్ గాంధీ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని, శాంతి, సౌభ్రాతృత్వం, సమానత్వంతో కూడిన బలమైన భారతదేశ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

# సమస్యల పరిష్కారమే అసలైన సమాఖ్యవాదం

**దక్షిణాది అభివృద్ధి చెందితేనే.. దేశాభివృద్ధి పరుగులు**
**కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు చేయూత**
**పథకాలకు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలి**
**ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**



**మహాబలిపురం,ఆగస్ట్20(నేటి ప్రభాత దర్శిని):**

కేంద్ర,రాష్ట్రాల మధ్య ఉన్న సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరించడంతో పాటు తీసుకున్న నిర్ణయాలను వేగంగా అమలు చేయడమే సహకార సమాఖ్యవాద స్ఫూర్తి అని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. భిన్నమైన ప్రయోజనాలు ఎదురైనప్పుడు కూడా న్యాయబద్ధమైన పరిష్కారాన్ని కనుగొనగలగడమే సమాఖ్య వ్యవస్థకు అసలైన పరీక్ష అని ఆయన పేర్కొన్నారు. మహాబలిపురంలో జరిగిన 31వ దక్షిణ ప్రాంతీయ మండలి సమావేశంలో ఆయన తెలంగాణ వైఖరిని స్పష్టంగా వెల్లడించారు. కేంద్ర హోం శాఖ మంత్రి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటుగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కర్నాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్, కేరళం ముఖ్యమంత్రి వీడీ సతీషన్, తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ ఇతర కీలక నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మహాబలిపురంలోని చారిత్రక కట్టడాలను ప్రస్తావించారు. బలమైన నిర్మాణానికి ప్రతి భాగం ఒకేలా ఉండాల్సిన అవసరం లేదని, ప్రతి భాగం తన వంతు భారాన్ని మోయాల్సి ఉంటుందని అన్నారు. భారత సమాఖ్య వ్యవస్థ కూడా ఇదే స్ఫూర్తితో పనిచేయాలని పేర్కొన్నారు. భిన్నమైన ప్రయోజనాలను న్యాయబద్ధంగా, చట్టబద్ధంగా, సమర్థవంతంగా సమన్వయం చేయగల సంస్థలు ఉండటమే నిజమైన సమాఖ్యవాదమని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. పెట్టుబడులు, పరిశ్రమలు, ఉద్యోగాలు, ప్రతిభ కోసం రాష్ట్రాల మధ్య పోటీ సహజమేనని ఆయన చెప్పుకొచ్చారు. నదులు, విద్యుత్ గ్రిడ్లు, కార్మికులు, వ్యాపారాలకు రాష్ట్ర సరిహద్దులు అడ్డంకులు కావని డిప్యూటీ సీఎం చెప్పారు.సమస్యలు రాష్ట్ర సరిహద్దుల ను ప్రభుత్వ ÷ళ్లై కంటే వేగంగా దాటుతాయి భట్టి చమత్కరించారు. ఈ పరస్పర ఆధారిత పరిస్థితుల నేపథ్యంలో దక్షిణ ప్రాంతీయ మండలి వంటి సంస్థల ప్రాధాన్యత మరింత పెరుగుతోందన్నారు. నిబంధనలు స్పష్టంగా ఉండడంతో పాటుగా అన్ని రాష్ట్రాలకు ఒకే నిబంధనలు వర్తించాలని తెలంగాణ కోరుకుంటోందని తెలిపారు. కృష్ణా జలాల విషయంలో తెలంగాణ చాలా స్పష్టంగా ఉందని చెప్పారు. ఇప్పటికే ఏర్పాటైన చట్టపరమైన వ్యవస్థల ప్రకారం రాష్ట్రానికి దక్కాల్సిన న్యాయమైన వాటాను తెలంగాణ కచ్చితంగా కోరుకుంటోందని చెప్పారు. దిగువ రాష్ట్రాల హక్కులకు భంగం కలిగించే ఏకపక్ష చర్యలను అడ్డుకోవాలని, కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలోని అన్ని రాష్ట్రాలకు ఒకే సూత్రాలను వర్తింపజేయాలని ఆయన చెప్పారు. తెలంగాణ,ఆంధప్రదేశ్ మధ్య కృష్ణా జలాల కేటాయింపు అంశం ప్రస్తుతం కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్?ఎఎ పరిధిలో ఉందని ఆయన గుర్తు చేశారు. చట్టపరమైన పక్రియ ద్వారా త్వరగా సమస్యకు పరిష్కారం కనుగొనాలని ఆయన చెప్పారు. మిగులు జలాలపై దిగువ రాష్ట్రంగా తెలంగాణకు ఉన్న హక్కులను దక్షిణాది రాష్ట్రాల ప్రాంతీయ మండలి సమావేశంలో భట్టి విక్రమార్క మరోసారి స్పష్టంగా చెప్పారు. పాలమూరు?రంగారెడ్డి, నక్కలగండి ఎత్తిపోతల పథకాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలను పరిరక్షించాలని చెప్పారు. కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలకు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని కోరారు. కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ చర్యలు కొనసాగుతున్నాయని, తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత?చేవెళ్ల ప్రాజెక్టును పునరుద్ధరించే చర్యలు కూడా ముందుకు సాగుతున్నాయని చెప్పారు. పాలమూరు?రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో మిగిలిన పనులను పూర్తి చేసి ప్రాజెక్టును పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావడానికి కేంద్రం సహకరించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014 అమల్లోకి వచ్చి 12 ఏళ్లు గడిచినా రెండు తెలుగు రాష్ట్రాల మధ్య అనేక అంశాలు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా ఈ సమస్యలకు తుది పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. పరిష్కారం అంటే అంతులేని ఉత్తర ప్రత్యుత్తరాలు కొనసాగించడం కాదని, ప్రతి కొన్ని సంవత్సరాలకు కొత్త అర్థాలు, వివరణలు ఇవ్వడం కూడా కాదని ఆయన వ్యాఖ్యానించారు. పెండింగ్ అంశాలు ఇకపై తుది నిర్ణయాలు, సమర్థవంతమైన అమలు దిశగా సాగాలని తెలంగాణ కోరుకుంటోందని అన్నారు. షెడ్యూల్ లోని ప్రభుత్వ సంస్థలు, కార్పొరేషన్ల విభజనకు సంబంధించి 23 సంస్థలపై తెలంగాణ తన అభిప్రాయాలను ఇప్పటికే కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు సమర్పించిందని తెలిపారు. ఆంధప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం?2014కు సంబంధించి సమస్యల పరిష్కారానికి తెలంగాణ సిద్ధంగా ఉందని తెలిపింది. సమస్యలు త్వరితగతిన పరిష్కారం కావాలని కోరుకుంటున్నప్పటికీ, అది తప్పనిసరిగా చట్టపరమైన వ్యవస్థ పరిధిలోనే ఉండాలని స్పష్టంగా చెప్పారు. షెడ్యూల్?చీ సంస్థలకు సంబంధించిన ఆస్తుల విభజనను ఆంధ్రప్రదేశ్ కోరుతోందని, అయితే పునర్వ్యవస్థీకరణ చట్టంలో అందుకు స్పష్టమైన ఆధారం లేవని ఆయన చెప్పారు. సెక్షన్ 75 కింద సౌకర్యాల కొనసాగింపునకు సంబంధించిన అంశాలు మినహా ఎలాంటి ఆస్తుల విభజనకు చట్టపరమైన మద్దతు లేదని తెలిపారు. ఈ అంశం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు పరిధిలో కూడా పెండింగ్‌లో ఉన్నందున, చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా న్యాయపరమైన పక్రియ ద్వారానే పరిష్కారం కనుగొనాలని కోరారు. నీటి భద్రత, ఇంధన భద్రత, వాతావరణ మార్పులు, పట్టణీకరణ, రవాణా?లాజిస్టిక్స్, ఆర్థిక పోటీతత్వం వంటి అంశాలు రాబోయే రోజుల్లో దక్షిణాది రాష్ట్రాలకు కీలక సవాళ్లుగా మారనున్నాయని అన్నారు. ఈ సవాళ్లను ఎదుర్కొనేందుకు రాష్ట్రాలు పోటీ పడుతూనే పరస్పరం సహకరించుకోవాల్సి ఉంటుందని చెప్పారు. దక్షిణ భారతదేశం కలిసి అభివృద్ధి చెందితే, భారతదేశం మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. తదుపరి 32వ దక్షిణ ప్రాంతీయ మండలి సమావేశాన్ని హైదరాబాద్‌లో నిర్వహించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. దక్షిణాది రాష్ట్రాల మధ్య సమస్యలకు చర్చల ద్వారా శాశ్వత పరిష్కారాలు కనుగొనాలని ఆకాంక్షించారు. ట్రిబ్యునల్ లేకుండా, కమిటీ లేకుండా, బహుశా మరోసారి ఉత్తర ప్రత్యుత్తరాలు కూడా లేకుండా సమస్యలు పరిష్కారం కావాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశానికి హాజరయ్యే అన్ని రాష్ట్రాలకు తెలంగాణ ఆత్మీయ ఆతిథ్యం అందిస్తుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు.

# ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

**అధికారులతో రోడ్డు భద్రతా కమిటీ సమావేశం**

**అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలి**

**వారం రోజుల్లో పనులు పూర్తి చేయాలన్న అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**




**నేటి ప్రభాతదర్శిని రాజన్న సిరిసిల్ల ప్రతినిధి**

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సంబంధిత అధికారులతో రోడ్డు భద్రతా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. జిల్లా కేంద్రంలోని రగుడు జంక్షన్ వద్ద రోడ్డు భద్రతా చర్యలు చేపట్టాలని, పనులు ప్రారంభించి వారం రోజుల్లోగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. నాంపల్లి జంక్షన్ వద్ద రోడ్డు మరమ్మతు పనులు చేపట్టాలని సూచించారు. పాఠశాలల సమీపంలో అవసరమైన చోట రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చీర్లవంచ--వల్లంపట్ల రహదారి మరమ్మతు పనులు చేపట్టాలని, వేములవాడ రెండవ బైపాస్ రోడ్డుకు అవసరమైన మరమ్మతులు పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటికే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిన పనులకు సంబంధించి మంజూరు వచ్చిన వెంటనే పనులు ప్రారంభిస్తామని అధికారులు అదనపు కలెక్టర్‌కు వివరించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, ప్రమాదాలకు అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి అవసరమైన నియంత్రణ చర్యలను వెంటనే చేపట్టాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో ఆర్ అండ్ బీ ఎస్ఈ బీమ్లా నాయక్, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా విద్యాధికారి మొండయ్య, పీఆర్ ఈఈ సుదర్శన్ రెడ్డి, జిల్లా వైద్యాధికారిణి ఏంజెలా ఆల్ఫ్రెడ్, ఎస్పీ డీఎస్పీ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, లోకేష్, జాతీయ రహదారి అధికారులు, ఆర్టీసీ డీఎంలు, ట్రాఫిక్ ఎస్సై లు, తదితరులు పాల్గొన్నారు.

# నషా ముక్త్ భారత్ అభియాన్ అవగాహన సదస్సు

**ఆకర్షణలకు గురై అపరిచితులను నమ్మి మోసపోవద్దు**

**చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా కోఆర్డినేటర్ ఆవుల సంపత్ యాదవ్**




**నేటి ప్రభాత దర్శిని కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ డాక్టర్స్ స్ట్రీట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల (బాలికలు)లో మహిళా శిశు సంక్షేమ శాఖ -- చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్ అభియాన్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా కోఆర్డినేటర్ ఆవుల సంపత్ యాదవ్ పాల్గొని బాలికలకు మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు, సైబర్ మోసాలు, సోషల్ మీడియా వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాలికలు ఆకర్షణలకు గురై అపరిచితులను నమ్మి మోసపోవద్దని సూచించారు. స్మార్ట్‌ఫోన్, సోషల్ మీడియాను జాగ్రత్తగా వినియోగించాలని, అపరిచిత వ్యక్తులతో వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని తెలిపారు. మత్తు పదార్థాలు వివిధ రూపాల్లో, కొన్నిసార్లు చాక్లెట్లు వంటి పదార్థాల ద్వారా కూడా పిల్లలను ఆకర్షించే అవకాశం ఉందని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని, ఎలాంటి అనుమానాస్పద పరిస్థితులు ఎదురైనా వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా చైల్డ్ హెల్ప్ లైన్ 1098కు సమాచారం అందించాలని ఆవుల సంపత్ యాదవ్ సూచించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ కేస్ వర్కర్ సుందరగిరి సాయికిరణ్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ విద్యార్థుల ఆందోళన

**భారీ ర్యాలీతో కలెక్టరేట్ ముట్టడికి యత్నం**



**నేటి ప్రభాత దర్శిని రాజన్న సిరిసిల్ల ప్రతినిధి**

సిరిసిల్లలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ విద్యార్థులు జీవో 97 రద్దు, వసతుల సాధనకై కలెక్టరేట్ ఎదుట తీవ్ర నిరసనలు వ్యక్తం చేశారు, రాజన్న సిరిసిల్లలో పాలిటెక్నిక్ విద్యార్థులు ఆందోళనకు దిగారు. శక్తి స్కీమ్‌ను రద్దు చేయడంతో పాటు జీవో నంబర్ 97ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు భారీ ర్యాలీ, ధర్నా నిర్వహించారు. పాలిటెక్నిక్ కళాశాల నుంచి జిల్లా కలెక్టరేట్ వరకు విద్యార్థులు భారీ ర్యాలీగా తరలివచ్చారు. అనంతరం కలెక్టరేట్ గేటు ముందు బైఠాయించి తమ నిరసనను వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆందోళన నేపథ్యంలో పోలీసులు భారీగా మోహరించి, కలెక్టరేట్ గేటు వద్ద బారికేడ్లు ఏర్పాటు చేశారు. కలెక్టరేట్‌లోకి చొచ్చుకెళ్లేందుకు విద్యార్థులు ప్రయత్నించడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో పోలీసులు, విద్యార్థుల మధ్య కొద్దిసేపు తోపులాట చోటుచేసుకుంది. బారికేడ్లను తోసుకుంటూ ముందుకు వెళ్లేందుకు విద్యార్థులు ప్రయత్నించారు. ప్రభుత్వం తమ డిమాండ్లను వెంటనే పరిష్కరించి పాలిటెక్నిక్ విద్యను కాపాడాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ గడ్డం నగేష్‌కు వినతిపత్రం అందజేశారు.

## మత్స్యకారుడి ఆయూకీ కోసం గాలింపు ముమ్మరం

**హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడి**

**అమరావతి,ఆగస్ట్20(నేటి ప్రభాత దర్శిని):**

సముద్రంలో గల్లంతైన మత్స్యకారుడు అప్పన్న ఆచూకీ కోసం గాలింపు చర్యలను ముమ్మరం చేయాలని హోంమంత్రి వంగలపూడి అనిత అధికారులను ఆదేశించారు. మత్స్యశాఖ, మెరైన్ పోలీసులు, కోస్ట్‌గార్డ్ సమన్వయంతో విస్తృతంగా గాలింపు చేపట్టాలని సూచించారు. ఈనెల 16న 8 మంది మత్స్యకారులు చేపల వేటకు వెళ్లగా.. సముద్ర తీరం నుంచి 12 నాటికల్ మైళ్ల దూరంలో బోటు ప్రమాదం జరిగిందని, ఈ ఘటనలో అప్పన్న గల్లంతయ్యారని అధికారులు మంత్రికి వివరించారు. మిగిలిన మత్స్యకారుల పరిస్థితిపైనా అనిత ఆరా తీశారు. గల్లంతైన అప్పన్నను క్షేమంగా గుర్తించి కుటుంబసభ్యుల వద్దకు చేర్చేందుకు అందుబాటులో ఉన్న అన్ని వనరులను వినియోగించాలని ఆదేశించారు. సముద్రంలో వేటకు వెళ్లే మత్స్యకారుల భద్రత విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని, గాలింపు చర్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని హోంమంత్రి తెలిపారు.

# మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుక





**నేటి ప్రభాతదర్శిని పెగడపల్లి**

పెగడపల్లి మండల కేంద్రంలో భారతరత్న,మాజీ స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు అలాగే సద్భావనా దివస్" (గుడ్‌విల్ డే) గా జరుపుకుంటారు. జాతీయ ఐక్యత, శాంతి, సామరస్యం మరియు లౌకికవాదాన్ని పెంపొందించేందుకు రాజీవ్ గాంధీ చేసిన కృషిని ఈ సందర్భంగా స్మరించుకుంటూ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కడారి తిరుపతి మాట్లాడుతూ, రాజీవ్ గాంధీ నాయకత్వం దేశానికి నూతన దిశను చూపిందని అన్నారు. యువతకు సాంకేతికత,విద్య, ఉపాధి రంగాల్లో విస్తృత అవకాశాలు కల్పిస్తూ ఆధునిక భారత నిర్మాణానికి ఆయన బలమైన పునాది వేశారని భారతదేశాన్ని ఆధునికత వైపు నడిపించిన దూరదృష్టి కలిగిన నాయకుడని, సమాచార సాంకేతికత, విద్యా రంగంలో సంస్కరణలు, పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం వంటి అనేక కీలక కార్యక్రమాలకు ఆయన పునాది వేశారని గుర్తు చేశారు. రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగిస్తూ గ్రామీణాభివృద్ధి, సామాజిక సమానత్వం, యువత సాధికారత మరియు ప్రజాస్వామ్య బలోపేతం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని పార్టీ మండల అధ్యక్షుడు కడారి తిరుపతి తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్ని గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు,యూత్ ప్రెసిడెంట్లు,తాజా మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బార్క్ ప్రాజెక్టుకు భారీ ఊరట

**అమరావతి,ఆగస్ట్20(నేటి ప్రభాత దర్శిని) :**

అనకాపల్లి జిల్లాలో చేపట్టనున్న బార్క్ ప్రాజెక్టుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఊరట కల్పించింది. ప్రాజెక్టు కోసం భూముల రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన స్టాంప్ డ్యూటీ, ఫీజులను మినహాయిస్తూ నిర్ణయం తీసుకుంది. అనకాపల్లిలో 4,950 ఎకరాల భూమి రిజిస్ట్రేషన్‌కు ఫీజులను మినహాయిస్తూ సర్కార్ జీవో జారీ చేసింది. తొలి దశలో అచ్చుతాపురం, మునగపాక మండలాల్లోని 1,947.225 ఎకరాల భూములకు స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజుల మినహాయింపు వర్తించనుంది. అనంతరం మిగిలిన భూములకు కూడా దశలవారీగా ఈ రాయితీని రెవెన్యూ శాఖ వర్తింపజేయనుంది.

# యుబీఐ వారి ఆర్. సే.టీ శిక్షణ కేంద్రం మంచి వరం

**శిక్షణ పొందిన అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాల అందజేత**

**గ్రామీణ ప్రాంత మహిళలు ఉచిత శిక్షణ ఎంతో మేలు**

**జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ అధికారి - యం. రఘు వరణ్**




**నేటి ప్రభాతదర్శిని జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా కేంద్రంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ద్వారా వివిధ రంగాలల్లో ఇస్తున్న ఉచిత శిక్షణ లను గ్రామీణ ప్రాంతాల మహిళలు, పురుషులు ఉపయోగించుకొని తద్వారా ఉపాధి అవకాశాలను పొందాలని జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ అధికారి యం. రఘువరణ్ అన్నారు. జిల్లా కేంద్రం లో గల ఖదీ× =ాజు× శిక్షణ కేంద్రం లో నిర్వహిస్తున్న జజుఎ కెమెరా శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంకి అయన హాజరైనారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ మ్ - సెర్ప్ సహకారం తో యు బి ఐ వారు ఇచ్చే శిక్షణ లను ఇవ్వడం జరుగుతుందనీ, ఆయా రంగాలలో ఆసక్తి ఉన్న మహిళలు, వారి కుటుంబ సభ్యులు ఇట్టి అవకాశాన్ని మంచిగా ఉపయోగించుకోవాలని, శిక్షణ పూర్తి అయిన వారికీ సర్టిఫికెట్ కూడా ఇవ్వడం జరుగుతుందనీ, శిక్షణ పూర్తి చేసుకున్న వారికి బ్యాంక్ ద్వారా, గ్రామ సంఘాల ద్వారా రుణాలు ఇప్పించి ఉపాధి కోసం అందివ్వడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్బంగా శిక్షణ పొందిన అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఆర్ఎస్ఈటిఐ డైరెక్టర్ మూట. బాపు, వాణినగర్ బ్రాంచి సీనియర్ మేనేజర్ ఆదిత్య , డీపీయం ఎస్ రమేష్, ఏపీఎం వి.గంగాధర్ సిబ్బంది , ఏ.శ్రీధర్, యం.రాకేష్, కే.వసంత మరియు శిక్షణ పొందిన అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

## లే ఔట్‌లోకి అక్రమంగా ప్రవేశించి దౌర్జన్యం

**ఫిర్యాదు కేసులో విచారణకు భూమన హాజరు**

**తిరుపతి,ఆగస్ట్20(నేటి ప్రభాత దర్శిని):**

తిరుపతి మాజీ ఎమ్మెల్యే, వైకాపా నేత భూమన కరుణాకరరెడ్డి తిరుచానూరు పోలీస్‌స్టేషన్‌లో విచారణకు హాజరయ్యారు. తిరుపతికి చెందిన వెంకటేశ్వర ప్రసాద్ ఫిర్యాదు ఆధారంగా ఈనెల 12న పోలీసులు కేసు నమోదు చేశారు. కరుణాకరరెడ్డితో పాటు ఆయన కుమారుడు అభినయ్ రెడ్డి.. వ్యక్తిగత న్యాయవాదితో కలిసి విచారణకు వచ్చారు. చంద్రగిరి డీఎస్పీ ప్రసాద్, తిరుచానూరు సీఐ సునీల్ కరుణాకరరెడ్డిని ప్రశ్నించారు. వైకాపా హయాంలో 2023 నవంబరు 4వ తేదీన కరుణాకరరెడ్డి, ఆయన అనుచరులు తిరుపతి రూరల్ మండలంలోని తనపల్లిలో తనకు చెందిన 7.91 ఎకరాల అప్రూవ్డ్ లేఅవుట్‌లోకి దౌర్జన్యంగా ప్రవేశించి దశాబ్దాల కిందట నాటిన మామిడి, టేకు, జామ, నేరేడు చెట్లను కొట్టేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ భూమిలో నుంచి భూమన కుటుంబానికి చెందిన మామిడి తోటకు రోడ్డు వేసేందుకు యత్నించారని, అక్కడున్న తన మనుషులను బెదిరించారని వెంకటేశ్వర ప్రసాద్ వివరించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను తిరుచానూరు సీఐ సునీల్‌కు అందజేశారు. ఈనెల 12న బాధితుడు ఫిర్యాదు ఇవ్వగా అదేరోజు పోలీసులు కేసు నమోదు చేశారు. దీనిపై భూమన, ఆయన కుటుంబసభ్యులు హైకోర్టును ఆశ్రయించగా విచారణకు సహకరించాలని స్పష్టం చేసింది. దర్యాప్తు కొనసాగించవచ్చని అధికారులకు సూచించింది. ఈ క్రమంలో భూ ఆక్రమణలకు సంబంధించి భూమనను పోలీసులు ప్రశ్నించారు.

# 50 సంవత్సరాలు గోల్డెన్ జూబ్లీ సంబరాలు







**నేటి ప్రభాత దర్శని / హైదరాబాద్, లలితా భాగ్, ఉప్పుగూడ**

శ్రీ విఘ్నేశ్వర సాయిధమం, మల్లికార్జున్ నగర యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ లలితాబాగ్ ఉప్పుగూడ కమిటీ సభ్యులు50 సంవత్సరాలు గోల్డెన్ జూబ్లీ సంబరాల్లో భాగంగా ప్రతి సంవత్సరం వైవిద్య భరితమైన థీమ్లతో చూపర్లను ఆ కట్టు కొంటూ ఈ సంవత్సరం వినాయక చవితికి ఆశ్చర్యంతో సరికొత్త థీమ్ విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వం వికసితభారత్ 2047 విజన్ తో రోబోటిక్ ఆర్మర్ వేసుకొని ఉంటాడని విశ్వకర్మని రవీంద్ర చారి నాగోల్ వారు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నిర్మిస్తున్నారని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బ్రాండ్ అంబాసిడర్ సుభాన్షు శుక్ల గారికి ఆహ్వానించడం జరుగుతుందని పత్రికా సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ రెడ్డి,మునిగంటి శశి కుమార్ చారి, గుండు శ్రీకాంత్, వెంకటేష్ బొడ్డు, దయానంద్, సాయి చరణ్ రెడ్డి, అఖిల్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# యూరియా కోసం 'యాప్' తిప్పలు - తికమకలో అన్నదాత!

**నేటి ప్రభాత దర్శిని బాన్సువాడ ప్రతినిధి**

యూరియా కోసం కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ఆన్ లైన్ బుకింగ్ విధానం రైతన్నల పాలిట శాపంగా మారింది. యూరియా కావాలంటే కేంద్ర ప్రభుత్వ యాప్ లోనే తప్పనిసరిగా బుక్ చేసుకోవాలనే నిబంధనతో రైతులు నానా తిప్పలు పడుతున్నారు.

**స్మార్ట్ ఫోన్ ఉంటేనే యూరియా.. చిన్న ఫోన్ వారికి నో ఛాన్స్!**

స్మార్ట్ ఫోన్ ఉంటేనే యూరియా బుకింగ్ అవుతోంది. సాధారణ చిన్న ఫోన్ ఉన్న రైతులకు బుకింగ్ చేసుకునే అవకాశమే లేకుండా పోయింది. దీంతో యూరియా బుక్ చేసుకోవాలంటే పెద్ద ఫోన్ ఉన్న వారిని ఆశ్రయించాల్సిన దుస్థితి నెలకొంది. యాప్ డౌన్లోడ్ చేయడం, వివరాలు నమోదు చేయడం తమకు తెలియడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**సిగ్నల్ కష్టాలు.. గంటల్లోనే స్టాక్ ఖాళీ!**

పెద్ద ఫోన్ ఉన్నా సిగ్నల్ సమస్యతో యాప్ ఓపెన్ కావడం లేదు. పొలాల వద్ద, మారుమూల గ్రామాల్లో నెట్వర్క్ లేక బుకింగ్ సాధ్యం కావడం లేదు. అతి కష్టం మీద యాప్ ఓపెన్ చేస్తే.. బుకింగ్ ప్రారంభమైన కొన్ని గంటల్లోనే స్టాక్ అయిపోయిందని చూపిస్తోంది. దీంతో రైతులు నిరాశతో వెనుదిరుగుతున్నారు.

**పాస్ బుక్ లో భూమి ఉంది.. యాప్ లో మాత్రం మాయం!**

రైతుల పట్టాదారు పాస్ బుక్ లో ఉన్న మొత్తం భూమి విస్తీర్ణం యాప్ లో కనిపించడం లేదు. యాప్ లో చూపిస్తున్న కొంత భూమికే యూరియా బుక్ అవుతోంది. మిగతా విస్తీర్ణానికి బుకింగ్ కావడం లేదని రైతులు వాపోతున్నారు.

**అధికారులకు తెలియదంటే.. రైతులు ఎక్కడికి పోవాలి?**

ఈ సమస్యపై వ్యవసాయ అధికారులను అడిగితే "ఈ యాప్ వివరాలు మాకు కూడా పూర్తిగా తెలియవు, ఇది కేంద్రం నుంచి వచ్చిన ఆదేశం" అంటూ చేతులెత్తేస్తున్నారు. దీంతో ఏం చేయాలో తెలియక రైతులు సొసైటీలు, వ్యవసాయ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. పంటలకు కీలక సమయంలో యూరియా అందకపోతే పంట దిగుబడిపై తీవ్ర ప్రభావం పడుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. సాంకేతికత పేరుతో తెచ్చిన ఈ విధానంపై గ్రామాల్లో అవగాహన కల్పించాలని, ఆఫ్ లైన్ లో కూడా యూరియా ఇచ్చే వెసులుబాటు కల్పించాలని రైతన్నలు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

# చౌక ధరల దుకాణం (రేషన్ షాప్)ఆకస్మిక తనిఖీ

**సన్న బియ్యాన్ని పారదర్శకంగా పంపిణీ చేయాలి**

**సమయపాలన పాటిస్తూ రేషన్ షాపులు నడపాలి**

**జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్**

**నేటి ప్రభాతదర్శిని ప్రతినిధి సిరిసిల్ల**



ప్రభుత్వం నిర్దేశించిన మేరకు రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యాన్ని పారదర్శకంగా పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. బోయినిపల్లి మండల కేంద్రంలోని చౌక ధరల దుకాణాన్ని జిల్లా కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. లబ్ధిదారులకు మూడు నెలలకు సంబంధించిన సన్న బియ్యం పంపిణీ జరుగుతున్న తీరును పరిశీలించారు. మూడు నెలలకు సంబంధించిన సన్న బియ్యం పంపిణీ, ఆన్లైన్లో లబ్ధిదారుల వివరాల నమోదు గురించి ఆరా తీశారు.ఇప్పటివరకు ఎంతమంది లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. తనిఖీలో తహసీల్దార్ షరీఫుద్దీన్, తదితరులు ఉన్నారు.

# రైతుల కోరిక మేరకు ఖరీఫ్ పంటకు నిజాంసాగర్ నీళ్లు విడుదల

**నీటిని పొదుపుగా వాడుకోవాలని రైతులకు సూచన**

**వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాసరెడ్డి**



**నేటి ప్రభాతదర్శిని బాన్సువాడ ప్రతినిధి**

రైతుల విజ్ఞప్తి మేరకు ఖరీఫ్ పంట సాగుకు అవసరమైన నీటిని నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి విడుదల చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం నిజాంసాగర్ ప్రాజెక్టును సందర్శించిన పోచారం శ్రీనివాసరెడ్డి ప్రాజెక్టు ప్రస్తుత నీటి నిల్వలపై ఇజు ప్రవీణ్ అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టులో 1400.84 అడుగుల నీటిమట్టంతో 12.284 ౹వీజ ల నీరు అందుబాటులో ఉందని అధికారులు తెలిపారు. నిజాంసాగర్ ఆయకట్టు పరిధిలో ఇప్పటికే వరి నాట్లు వేసుకున్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఖరీఫ్ పంటకు నీటిని విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆయన వెల్లడించారు.ఎల్-నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో రైతులు నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని, అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించుకుని పంటలు కాపాడుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.సాగునీరు విడుదలకు నిర్ణయం తీసుకున్న భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బాన్సువాడ రైతుల పక్షాన పోచారం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అలాగే బాన్సువాడ నియోజకవర్గంలోని నాన్-కమాండింగ్ ఏరియాలకు సాగునీరు అందించేందుకు నిర్మిస్తున్న సిద్దాపూర్ రిజర్వాయర్ రివైజ్డ్ శాంక్షన్ కు అంగీకారం తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ, నిజాంసాగర్ మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# అద్దెకున్న యువకుడి దురాగతం

## ప్రశ్నించిన పాపానికి ఓనర్ దారుణహత్య

**విశాఖపట్టణం,ఆగస్ట్20(నేటి ప్రభాత దర్శిని) :**

విశాఖ నగరంలో ఓ విశ్రాంత ఉద్యోగి దారుణ హత్యకు గురయ్యారు. ఇంట్లో అద్దెకున్న వారిని ప్రశ్నించినందుకు వారే ఈ హత్యకు ఒడిగట్టారు. వివరాల్లోకి వెళితే.. ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్ సమీపంలోని ఓ అపార్ట్మెంట్ ఎ÷-లాట్లో అ÷-దదెకు ఉన్న ఐదుగురు యువకులు మూడు రోజుల క్రితం ఎ÷-లాట్ను ఖాళీ చేశారు. అయితే, వారు ఖాళీ చేసిన ఫ్లాట్లోని సామగ్రి ధ్వంసం చేశారనే కారణంతో యజమాని దుర్గాప్రసాద్ యువకులను పిలిపించారు. ఆయనతో మాట్లాడేందుకు వచ్చిన ఇద్దరు యువకులు వాగ్వాదానికి దిగడంతో ఘర్షణ జరిగింది. వారిలో ఓ యువకుడు దుర్గాప్రసాద్పై దాడి చేయడంతో ఆయన మృతి చెందినట్లు సమాచారం. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లు.. బాధితులకు అందజేత




**నేటి ప్రభాత దర్శిని ! హైదరాబాద్, రాజేంద్రనగర్!**

అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ సందర్భాలలో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లు బాధితుల ఫిర్యాదు రావడంతో అట్టి ఫిర్యాదు పై అత్తాపూర్ ఇన్ స్పెక్టర్ ఏ, సీతయ్య, డిటెక్టివ్ ఇన్ స్పెక్టర్ రాజు నాయక్ తో పాటు క్రైమ్ టీం సిబ్బంది కలిసి ,మొబైల్ ఫోన్ యొక్క ఐ,ఎం,ఈ, ఐ ,నెంబర్ ప్రకారం కొత్తగా వచ్చిన (సి, ఈ,ఐ,ఆర్ )ప్రోటల్ ద్వారా (25)ఫోన్లను రికవరీ చేసి వాటికి సంబంధించిన వ్యక్తులను అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అత్తాపూర్ ఇన్ స్పెక్టర్ ఏ, సీతయ్య.చేతుల మీదుగ (25) మంది బాధితులకు సెల్ ఫోన్లు అందజేశారు. ఈ సందర్భంగా అత్తాపూర్ ఇన్ స్పెక్టర్ సీతయ్య మాట్లాడుతూ ప్రజలు పోగొట్టుకున్న వెంటనే స్థానిక పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేయడం వల్ల(జజు×=) ద్వారా రికవరీ చేయడం సులభంగా అవుతుందని అన్నారు.

# ఉప్పుగూడ తానాజీ నగర్, సరస్వతి శిశు మందిర్ లో సైన్స్ ఫెయిర్






**నేటి ప్రభాత దర్శిని / హైదరాబాద్ చంద్రాయన గుట్ట,ఉప్పుగూడ**

శ్రీ సరస్వతి శిశు మందిర్ తానాజీ నగర్ ఉప్పుగూడలో విద్యార్థిని, విద్యార్థుల నైపుణ్యాలకు నిదర్శనమైన, సైన్స్ ఫెయిర్, ఆదర్శ నాయకుల కార్యక్రమాలను మేము నిరంతరం నిర్వహిస్తామని ప్రిన్సిపల్ లావణ్య తెలిపారు. లావణ్య మాట్లాడుతూ మా పాఠశాల ముఖ్య ఉద్దేశం సదాచారం, పిల్లలకు నైతిక విలువలు పెంచడం, కుటుంబ పరిస్థితులపై అవగాహన కల్పించడం, తమ తమ ఆచార వ్యవహారాల కూర్పు నేర్పడం మా ఈ సరస్వతి శిశు మందిరం యొక్క ముఖ్య ఉద్దేశం. మా ఈ పాఠశాల 1982 లో 52 మంది విద్యార్థిని విద్యార్థులతో మొదలై ఇప్పుడు 252 మంది విద్యార్థిని విద్యార్థులతో అలరారు తుందని కొనియాడారు. మా పాఠశాల ప్రత్యేకత సువిశాలమైన ప్రాంగణం ఉండడం విద్యార్థిని విద్యార్థులకు ఆటలకు,, కళా నైపుణ్యతకు చూడడానికి అన్ని విధాల అనువైన ప్రాంతంగా పిల్లలకు సంతోషదాయకంగా కొలుస్తున్న మా ఈ సరస్వతి శిశు మందిర్ ప్రత్యేకతగా ప్రధానోపాధ్యాయురాలు చెప్పుకొచ్చారు.

# ఆదాని డేటా సంటర్ ఏర్పాటుకు ప్రతిపాదనలు

**రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి ఆమోదం**

**అమరావతి,ఆగస్ట్20(నేటి ప్రభాత దర్శిని):**

ఏపీలో డేటా సెంటర్ల ఏర్పాటుపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అదానీ ఇన్ఫ్రా ప్రతిపాదనలకు రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి ఆమోదం తెలిపింది. విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో గూగుల్ డేటా సెంటర్ నిర్మాణానికి సంబంధించిన విక్రయ ఒప్పందాల్లో మార్పులకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అదానీ ఇన్ఫ్రా అనుబంధ సంస్థలైన విశాఖ హైపర్స్కేల్, మెగా, రాంబిల్లి డేటా సెంటర్ పార్కులకు సవరించిన నిబంధనలు వర్తించనున్నాయి. రాష్ట్రంలో డేటా సెంటర్ల ద్వారా భారీ పెట్టుబడులు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో విదేశీ వాణిజ్య రుణాలు పొందేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. భూ కేటాయింపు రద్దు నోటీసులు జారీ చేయడానికి ముందు సంస్థలకు 30 రోజుల సమయం ఇచ్చేలా ఒప్పందంలో సవరించింది. గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 5.84 ఎకరాల భూమిని అదానీ సంస్థకు లీజుకు కేటాయించేందుకు నిర్ణయం తీసుకున్నారు. దేవాదాయ శాఖ భూములకు వర్తించే లీజు రేట్ల ప్రకారం, ఎస్ఆర్ఓ విలువలో 3 శాతం చొప్పున లీజు రేటును నిర్ణయించనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. జీఎస్టీ ఆదాయం రాష్ట్రానికే వచ్చేలా డేటా సెంటర్ నిర్మాణాలు, సరఫరాదారులు ఏపీలోనే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఏపీ ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

TS 24 0026809
నేటి ప్రభాతదర్శిని
www.netiprabhatadarshini.in 94932 72754



శుక్రవారం | హైదరాబాద్
21-08-2026
www.netiprabhathadarshini.com

## 90 ఏళ్ల ఘనమైన నట వారసత్వం మాది




భారతీయ చలనచిత్ర పరిశ్రమలో 90 ఏళ్ల ఘనమైన కుటుంబ వారసత్వాన్ని ముందుకు తీసుకువెళ్తున్న అక్కినేని త్రయం అక్కినేని నాగార్జున, నాగ చైతన్య, అఖిల్ తాజాగా సరికొత్త స్టైలిష్ లుక్స్‌తో అదరగొట్టారు. ప్రముఖ అంతర్జాతీయ వినోద మీడియా సంస్థ 'వెరైటీ ఇండియా' రెండో ఎడిషన్ కవర్ పేజీపై ఈ ముగ్గురు హీరోలు మెరిశారు. ఈ సందర్భంగా నాగార్జునతో పాటు అతడి కుమారులు వారి సినీ ప్రయాణం, కెరీర్‌కు సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. అక్కినేని కుటుంబం నుంచి తొమ్మిది దశాబ్దాల సినిమా చరిత్ర కొనసాగుతుండటం పట్ల టాలీవుడ్ కింగ్ నాగార్జున సంతోషం వ్యక్తం చేశారు. లెగసీ అంటే కేవలం నటులుగా ఉండటం కాదని, మొత్తం సినిమా రంగానికే సేవ చేయడమని ఆయన స్పష్టం చేశారు. అక్కినేని నాగేశ్వరరావు అడుగుజాడల్లో తాను ప్రయాణించానని, ఇప్పుడు తన కుమారులు నాగచైతన్య, అఖిల్ కూడా అదే బాటలో నడుస్తున్నారని తెలిపారు. సృజనాత్మక రంగంలో క్రమశిక్షణ ఎంత ముఖ్యమో చెబుతూ, షూటింగ్ సెట్స్‌లో ఎవరికోసం ఎప్పుడూ ఇబ్బంది కలిగించకూడదనే తన సిద్ధాంతాన్ని గుర్తుచేసుకున్నారు. 'శివ', 'గీతాంజలి' వంటి సాహసోపేతమైన చిత్రాలతో తాను ఎలా కొత్త మార్గాన్ని ఎంచుకున్నానో, అదే రీతిలో కుమారులు కూడా సొంత గుర్తింపు తెచ్చుకోవాలని నాగార్జున ఆకాంక్షించారు. నాగచైతన్య మాట్లాడుతూ.. దాదాపు 90 ఏళ్ల సినిమా ప్రయాణం కాలాతీతమైనదని, తాత నాగేశ్వరరావు, తండ్రి నాగార్జునల నుంచి తాను ఎంతో నేర్చుకున్నానని చైతూ తెలిపారు. సినిమా పరిశ్రమలోకి వచ్చిన మొదట్లో తనకంటూ ఒక స్టైల్ వెతుక్కునే క్రమంలో ఎంతో ఒత్తిడిని ఎదుర్కొన్నానని, అయితే కాలక్రమేణా సినిమాపై ఉన్న ఇష్టంతో ఆ సవాళ్లను అధిగమించానని చెప్పారు. అక్కినేని కుటుంబం అందించిన లెగసీని కాపాడుకోవడం తమ బాధ్యత అని యంగ్ హీరో అఖిల్ అక్కినేని పేర్కొన్నారు. తమ కుటుంబం నుంచి వచ్చిన వారసత్వాన్ని 'బంగారు బ్యాటన్'తో పోల్చిన ఆయన, దానిని మరింత ముందుకు తీసుకువెళ్లడమే తమ లక్ష్యమని తెలిపారు. తాత ఇచ్చిన వారసత్వాన్ని ఎప్పటికీ గుండెల్లో దాచుకుంటామని అఖిల్ భావోద్వేగంగా పంచుకున్నారు.

## తల్లిదండ్రుల మధ్య సేదదీరిన విజయ్ దేవరకొండ

### ఫోటోను షేర్ చేసిన రష్మిక మందన్నా

టాలీవుడ్ రౌడీ హీరో విజయ్ దేవరకొండ తన కుటుంబంతో గడిపిన మధురమైన క్షణాలకు సంబంధించిన ఒక క్యూట్ ఫోటోను సోషల్ మీడియాలో పంచుకున్నారు. ప్రస్తుతం ఈ పిక్ నెట్టింట తెగ వైరల్ అవుతోంది. భారీ వర్షాల కారణంగా విజయ్ తాజా సినిమా షూటింగ్ అనూహ్యంగా రద్దు కాగా, ఆ సమయాన్ని ఆయన పూర్తిగా తన కుటుంబంతో కలిసి విశ్రాంతిగా గడపాలని నిర్ణయించుకున్నారు. చిన్నతనంలో తాను ఎంతో ఇష్టపడే ప్రదేశంలో, తన తల్లిదండ్రుల మధ్య హాయిగా నిద్రపోతున్న ఒక అరుదైన ఫోటోను ఆయన తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ వేదికగా అభిమానులతో పంచుకున్నారు. ఈ పిక్‌కు విజయ్ క్యాప్షన్ ఇస్తూ, వర్షం కారణంగా షూటింగ్ రద్దయిందని, చిన్ననాటి ఇష్టమైన ప్రదేశంలో మధ్యాహ్నం పూట ఇలా ప్రశాంతంగా నిద్రపోవడం వల్ల తన ఎనర్జీ రీఛార్జ్ అయిందని తెలిపారు. అంతేకాకుండా, ఈ అందమైన ఫోటోను తన సతీమణి, ప్రముఖ నటి రష్మిక మందన్న తీశారంటూ ఆమెకు ప్రత్యేకంగా క్రెడిట్ ఇవ్వడం విశేషం. ఈ దంపతుల అన్యోన్యతను చూసి అభిమానులు మురిసిపోతున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో వివాహ బంధంలోకి అడుగుపెట్టిన విజయ్, రష్మిక జోడీ ఆన్ స్క్రీన్‌పై కూడా మరోసారి సందడి చేయడానికి సిద్ధమవుతోంది. రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక పీరియాడికల్ డ్రామా 'రణబాలి' చిత్రంలో ఈ రియల్ లైఫ్ కపుల్ ఆన్ స్క్రీన్‌పై జంటగా నటిస్తున్నారు.



# జిల్లా కలెక్టర్ రాజ్యాంగా బద్ధంగా విధులు నిర్వహించాలి

### పట్టాలు పంపిణీ చేసి మూడేళ్లు గడుస్తున్నాయి
### సర్ ప్రక్రియలో భాగంగా నమోదు ప్రక్రియ పూర్తి చేయాలి
### మాజీ మంత్రి బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి

**నేటి ప్రభాత దర్శిని జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని కేంద్రంలోని.బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్ లో మాజీ మంత్రి బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి, జగిత్యాల జిల్లా పరిషత్ తొలి మాజీ ఛైర్పర్సన్ దావా వసంత సురేష్ తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.2008 లో జగిత్యాల పట్టణంలో ఇల్లు లేని నిరుపేదలకు 4000 ఇల్లు మంజూరు చేయగా,తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత కేవలం హైదరాబద్, సిద్దిపేట మినహా కేవలం జగిత్యాలలో 4000 డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరు చేశారు. అప్పటి మున్సిపల్ మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారు.2023 ఎన్నికలకు ముందు 3500 మందికి డబుల్ బెడ్రూం ఇళ్ల పట్టాలు మంజూరు చేశారు. జగిత్యాల మున్సిపల్ లో వార్డులు 48 నుండి 50 ఎన్నికలకు ముందు రెండు మున్సిపల్ వార్డులు పెంచారు. నూకపల్లి లోనే వార్డులు ఏర్పాటు చేయాలని తాను ఎమ్మెల్సీగా కలెక్టర్ మున్సిపల్ కార్యదర్శికి వినతి పత్రం సమర్పించాను అని జీవన్ రెడ్డి గుర్తు చేశారు.ఓటర్ ఎక్కడ నివాసం ఉంటే అక్కడ ఓటరు పేరు నమోదు చేయాలి.. రెండు ప్రాంతాల్లో ఓటు హక్కు ఉంటే ఓటరు అనుమతి తో ఒక చోట మాత్రమే ఓటు నమోదు చేసుకోవాలి.నూకపల్లి డబుల బెడ్రూం లో సుమారు 4000 మంది ఇళ్లలో సర్ ప్రక్రియలో ఒక్క ఓటు కూడా నమోదు కాలేదు. నివాసం ఉన్న ప్రాంతాన్ని పరిగణ లోకి తీసుకోకుండా ఎలక్షన్ కమిషన్ నిబంధనలకు విరుద్ధంగా గత ఎన్నికల జాబితాను పరిగణలోకి తీసుకొని, జిల్లా యంత్రాగం ఏం చేస్తుంది.మౌలిక సదుపాయాల కల్పన ఏర్పాటు తోపాటు డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కరించాలి.నాలుగు వేల మంది కి ఒక్క రేషన్ దుకాణం లేదు.డబుల్ బెడ్రూం ఇళ్లలో నాలుగు వేల కుటుంబాలు నివసితం ఉంటున్నాయా లేవా..చెప్పాలి.జిల్లా ఎన్నికల అధికారిగా జిల్లా కలెక్టర్ సర్ ప్రక్రియలో భాగంగా ఓటర్లు నివసితం ఉన్న చోట నమోదు చేయకపోవడం బీ ఎల్ ఓ ల నిర్లక్ష్యమా.. కలెక్టర్ నిర్లక్యమ.. ఎవరు బాధ్యత వహిస్తారో చెప్పాలి .లబ్ధిదారులకు కేటాయించిన ఇళ్లలో ఉండకపోవడనికి ఎవరు బాధ్యులు..అని



నిలదీశారు. నూకపల్లి అర్బన్ హౌసింగ్ లో 2009 లో మంజూరు అయిన ఇళ్లల్లో 1625 ఇల్లు వివిధ దశల్లో నిలిచి పోయాయి.డబుల్ బెడ్రూం ఇళ్ల లో మిగిలిన కేటాయింపు ఏవిదంగా చేయబోతున్నారు.. ఎల్ 2 లో ఎంతమంది లబ్ది దారులు ఉన్నారు.. వీరికి ఏవిధముగా ఇళ్ళు కేటాయించబోతున్నారు ప్రకటించాలి.ఎవరికైనా ఇళ్ళు కావాలంటే ఎమ్మెల్యే దగ్గరికి పోవాలంటున్నారు..ఇళ్ళు మంజూరు అధికారం ఎమ్మెల్యే కు ఇచ్చారా..ఇస్తే ఇచ్చామని చెప్పాలి..లబ్ధిదారుల ఎంపిక కు ఎమ్మెల్యేకు అధికారం ఇస్తే ప్రకటించాలి..జగిత్యాలను ఎమ్మెల్యే కు లీజు అగ్రిమెంట్ ఇచ్చారా..అని ప్రశ్నించారు.జగిత్యాల జిల్లా లో యంత్రాంగం పని చేస్తున్నదా.ఎల్ 2 లో అత్యంత పేదరికంలో ఉన్న వారిని గుర్తించి ఇళ్లు మంజూరు చేయాలి.

**జిల్లా కలెక్టర్ రాజ్యంగా బద్దంగా విధులు నిర్వహించాలి**

నూకపల్లి లో నివసితం ఉన్న వారి ఒక్క పేరు కూడా నమోదు కాలేదు.. నూకపల్లి లో ఒక్కరు కూడా ఉండడం లేదా..చెప్పాలి.1200 ఓటర్లు మించితే అదనంగా బూత్ కూడా ఏర్పాటు చేయాలని ఎలక్షన్ కమిషన్ చెబుతుంది. ఎమ్మెల్సీ ఎల్ రమణ శాసన మండలిలో ప్రశ్న లేవనేతితే మంత్రి పర్యటిస్తామని హామీ ఇచ్చారనీ గుర్తు చేశారు. సర్ ప్రక్రియలో పదివేల మంది పౌరుల ఓటర్లు నివసితం ఉన్న చోట ఓటు నమోదు చేయకపోవడం పై ఎవరు బాధ్యత వహిస్తారు అని నీలదీశారు.నూకపల్లి లో నమోదు చేయకపోవడంతో రేషన్ కోసం గతంలో ఉన్న ప్రాంతానికి వెళ్లాల్సి వస్తుంది..ఓటర్ నమోదు ప్రక్రియ చేయండి..రవాణా వసతి, రేషన్ దుకాణం, పాఠశాల ఏర్పాటు చేయాలి.జగిత్యాల లో కెసిఆర్ 4000 డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరు చేశారు.భూ భారతి లో భూ బదలాయింపు కబ్జా కాలం చేర్చబడలేదు..అధికారులు పట్టాదారుపాస్ పుస్తకం ప్రకారం రిజిస్టర్ చేయాల్సి ఉండగా ఎమ్మార్వోకు చట్టంలో లేని అధికారాలు ఎక్కడి నుండి వస్తాయి. కబ్జాలో ఉన్నారా లేదా.. అని పరిశీలించడం అవినీతికి ఆస్కారం కల్పిస్తున్నది. బీర్పూర్, రాయికల్ లో అధికారులు ఏసిబి కి పట్టుబడుతున్నారు.22ఏ హైదరాబద్ కు మాత్రమే పరిమితం లేదు.. జగిత్యాల లో కూడా ఉన్నాయి రెవెన్యూ మంత్రి జగిత్యాల పర్యటన నేపథ్యంలో 22 ఏ, భూ భారతి లో ఎన్ని దరఖాస్తులు ఎన్ని పెండింగ్ ఉన్నాయి. అన్నింటికి ఫుల్ స్టాప్ పెట్టాలి..

**సర్ ప్రక్రియలో భాగంగా నమోదు ప్రక్రియ పూర్తి చేయాలి.**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ఒక్కో ఇంటికి 5 లక్షలకు గాను 3,40,000 ఇచి చేతులు దులుపుకున్నారు. ఫైనల్ బిల్ వస్తాదా రాదా అని లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు.ఆరు నెలలుగా బిల్లులు చెల్లించకుండా ఎందుకు జాప్యం చేస్తున్నారు..తక్షణమేబిల్లుల చెల్లింపు చేయాలి..కొండ సుష్మిత, చిన్న రెడ్డి కి కాంగ్రెస్ పార్టీ షో కాస్ నోటీసు లు జారీచేయడం పై విలేకరులు అడిగిన ప్రశ్నకు జీవన్ రెడ్డి స్పందించారు.వలసదారుల తో సమస్య ఉత్పన్నం అవుతుంది..కొండా సుష్మితనూ రెచ్చగొట్టిన రేవంత్ రెడ్డి కి కేసు నోటీస్ కి ఇవ్వాలి..2034 వరకు రేవంత్ రెడ్డి నేను ముఖ్యమంత్రి అంటే మల్లికార్జున ఖర్గే పవర్ ఆఫ్ అటార్నీ రేవంత్ రెడ్డికి రాసి ఇచ్చారా... అని ప్రశ్నించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ విచ్చినానీకి ప్రధాన కారణమే రేవంత్ రెడ్డి.. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించి, కాంగ్రెస్ విచ్చిన్ననం చేస్తున్నదే రేవంత్ రెడ్డి.. క్రమశిక్షణ కమిటీ రేవంత్ రెడ్డి చెప్పు చేతుల్లో ఉన్నట్టు కనపడుతుంది..కాంగ్రెస్ ను కనుమరుగు చేయడం కోసమే రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ లో చేరాడు .తెలంగాణ రాష్ట్రాన్ని రేవంత్ రెడ్డి కి రాసిచినం అంటే కాంగ్రెను మరిచిపోవాలి..షో కాస్ నోటీస్ ఇవ్వాల్సి వస్తె ముందుగా రేవంత్ రెడ్డి కి ఇవ్వాలి..రాష్ట్రంలో పార్టీ ఫిరాయింపులను తెర లేపిందే రేవంత్ రెడ్డి అని. విమర్శించారు.రెండేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ ఉండదు.. రేవంత్ రెడ్డి ఉండనియడు.. జోస్యం చెప్పారు.సమావేశంలో వేంకటేశ్వర రావు, మున్నా, శీలం ప్రవీణ్ కుమార్, రమేష్ రావు, గాజుల రాజేందర్, దేవేందర్ నాయక్, కోరుకంటి రాము, తోట హరీష్, పుప్పాల అశోక్, దేవేందర్ నాయక్, సామల రాజశేఖర్, రాగుల ప్రదీప్, రజనీకాంత్, కళ్లేపల్లి దుర్గయ్య, వోళ్ళం మల్లేశం, పొట్టవతిని సతీష్, శీలం సురేందర్, చందా రాధ కిషన్, రఘువీర్ గౌడ్ , నేహాల్, ధర రమేష్ బాబు, శ్రీరాముల గంగాధర్, మల్లారెడ్డి, చెట్పల్లి సుధాకర్, మామిడిపల్లి మహిపాల్, నక్క జీవన్,ఆనంద్ రావు, కట్కూరి రాజేందర్,అభి,హరి,గంగారెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

## మ్యూజికల్ డ్రామా.. జగమే సంగీతం

### అమెజాన్‌లో 4నుంచి వెబ్ సీరిస్

టాలీవుడ్‌లో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిన మ్యూజికల్ డ్రామా సిరీస్ 'జగమే సంగీతం' ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియో ఈ సిరీస్ ప్రపంచవ్యాప్త ప్రీమియర్ తేదీని అధికారికంగా ప్రకటించింది. కర్ణాటక సంగీత నేపథ్యంతో రూపొందిన ఈ ఒరిజినల్ సిరీస్ సెప్టెంబర్ 4 నుంచి ప్రసారం కానుంది. ప్రముఖ హిందీ సిరీస్ 'బందిష్ బాండిట్స్' స్ఫూర్తితో తెరకెక్కిన ఈ ప్రాజెక్ట్‌ను పల్నాటి సూర్య ప్రతాప్ సృష్టించి దర్శకత్వం వహించగా, సుష్మిత కొణిదెల నిర్మించారు. ప్రకాష్ రాజ్, శ్రీకాంత్, మధుబాల ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రంలో అక్షయ్ లగుసాని, సుస్మితా శెట్టి తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. వంగాల సూర్య మనోజ్, శ్రావణి సముద్రాల, ఎ.ఆర్. ప్రభావ్ ఈ సిరీస్‌కు కథను అందించగా, విశాల్ చంద్రశేఖర్ అందించిన సంగీతం ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. కర్ణాటక సంగీత సంప్రదాయాలను సమకాలీన శ్రుతులతో మేళవిస్తూ ఆయన అందించిన స్వరాలు ఈ కథకు ప్రాణం పోశాయని చెప్పవచ్చు. భారత్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా 240కి పైగా దేశాల్లో తెలుగుతో పాటు తమిళ డబ్బింగ్ వెర్షన్, ఇంగ్లీష్ సబ్‌టైటిల్స్‌తో ప్రైమ్ వీడియోలో ఈ సిరీస్ అందుబాటులోకి రానుంది. ఈ కథ విషయానికొస్తే.. కర్ణాటక సంగీత వారసత్వాన్ని కలిగిన కుటుంబం మరియు దాని మూలాల చుట్టూ ఈ సిరీస్ తిరుగుతుంది. తన తాత గారి సంగీత వారసత్వాన్ని కొనసాగించాలనుకునే బాలు అనే యువకుడు.. కుటుంబ బంధాలు, రహస్యాలు, సాంప్రదాయ కట్టుబాట్ల మధ్య ఎలా నలిగిపోయాడనేదే ప్రధానాంశం. తన కుటుంబం నిర్మించిన ప్రతిష్టను కాపాడుకుంటూనే, తనకంటూ ప్రత్యేకమైన కళాత్మక స్వరాన్ని ఎలా కనుగొన్నాడనే భావోద్వేగ ప్రయాణాన్ని ఇందులో చూపించనున్నారు. సంగీతంలోని భావోద్వేగ శక్తిని చాటిచెప్పే హృద్యమైన కథే 'జగమే సంగీతం' అని, సంప్రదాయం, ఆశయం వంటి అంశాలను ఇది అద్భుతంగా అన్వేషిస్తుందని తెలిపారు. అలాగే నిర్మాత సుష్మిత కొణిదెల మాట్లాడుతూ.. సంగీతం కేవలం ఒక కళ మాత్రమే కాకుండా, ఆ కుటుంబంలోని ప్రేమ, సంఘర్షణలను తెలిపే భావోద్వేగ భాషగా ఎలా మారుతుందో ఈ సిరీస్ ద్వారా చూపిస్తున్నామని పేర్కొన్నారు. అసాధారణ నటీనటులతో తెరకెక్కిన ఈ సంగీత భరిత ప్రయాణాన్ని ప్రేక్షకులు తప్పకుండా ఆస్వాదిస్తారని యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది.

## మమితా బైజు.. మరో మూవీతో సిద్ధం

'ఇప్పుడెందుకు చంద్రముఖిలో జ్యోతికలా బిహేవ్ చేస్తున్నావు' అంటూ 'విశ్వనాథ్ అండ్ సన్స్' చిత్రంతో ఇటీవలే తెరపై సందడి చేసి కుర్రకారుని ఆకట్టుకుంది అందాల తార మమితా బైజు. ఇప్పుడీ జోష్‌లోనే మరో ప్రేమకథతో ప్రేక్షకుల్ని అలరించడానికి రెడీగా ఉంది. ఆమె, నివిన్ పౌలీ జంటగా నటించిన చిత్రం 'బెత్లెహెం కుడుంబ యూనిట్'. 'ప్రేమలు' ఫేమ్ గిరీశ్ ఏడీ తెరకెక్కించారు. ఇప్పటికే విడుదలైన ట్రైలర్‌కు సినీప్రియుల నుంచి మంచి స్పందన వచ్చింది. ఇందులో భాగంగానే తాజాగా మరో పోస్టర్‌ను ఇన్‌స్టా వేదికగా పంచుకుంది మమిత. అందులో ఆమె కూర్చొని చిరునవ్వులు చిందిస్తూ ఆకట్టుకుంటుంది. ఫహాద్ ఫాజిల్, దిలీష్ పోతాన్ నిర్మించిన ఈ రొమాంటిక్ ప్రేమకథా చిత్రం ఈ నెల 21న థియేటర్లలోకి రావడానికి సిద్ధంగా ఉంది.

